# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 10 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 187 పేజీలు 08 వెల : 6/-




## సన్నవడ్లకు

# బోనస్ బోగస్సే

- కోతలు, వాతలు లేకుండా రైతులు పండించిన
- ప్రతి పంటను కొనుగోలు చేయాలి : ఎంఎల్ఎ హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్‌ది అసలు పాలన అయితే కాంగ్రెస్‌ది కొసరు పాలన అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను తుంగలో తొక్కి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని మండిపడ్డారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఎన్నికల అనంతరం సన్నవడ్లకే బోనస్ ఇస్తామని సిఎం రేవంత్‌రెడ్డి మాటా మార్చారని గుర్తు చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ 48 గంటల లోపు సన్నవడ్ల బోనస్ డబ్బులను జమ చేస్తామని గొప్పగా చెప్పి 48 రోజులు గడుస్తున్నా ఆ డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయలేదన్నారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ.432 కోట్ల సన్న వడ్ల డబ్బులను రైతులకు బాకీ పడిందన్నారు. బోనస్ డబ్బుల కోసం రైతులు కలెక్టర్ల, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. రైతు బం ధు సైతం ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇచ్చే రూ.6 వేలు సైతం సరిగ్గా ఇవ్వడం లేదన్నారు. రైతుబంధుతో పాటు రుణమాఫీ, బోనస్ డబ్బులు లాంటి అనేక కాం గ్రెస్ అమలు చేయకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. కంది రైతులపై సర్కార్ పగపట్టిందని, రైతులు పండించిన కంది పంట మూడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనడం సిగ్గుచేటని మండిపడ్డారు. రైతులు పండించిన కంది పంట మొత్తం మద్దతు ధర

మిగతా 4లో..

## ఒకే దేశం.. ఒకే ఎన్నికకు

# మేం అంగీకరించం

### దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి : ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్‌లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



'ఒకే వ్యక్తి-ఒకే పార్టీ' అనేదే ప్రధానమంత్రి నరేంద్రమోడీ రహస్య అజెండా అనీ, దానికే ఆయన 'ఒకేదేశం-ఒకే ఎన్నిక' అని పేరు పెట్టుకున్నారని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. వార్డు, సర్పంచ్ ఎన్నికలు మొదలు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల వరకు మొత్తంగా ఆయన పెత్తనాన్నే కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి కూడా ప్రధాని మోడీ వస్తున్నారంటే దేశంలో రాజకీయ పరిస్థితులు ఏ దిశగా సాగుతున్నాయో అర్థమవుతున్నదని చెప్పారు. దేశంలో కుటుంబ నియంత్రణ పాటించాలని నిబంధన విధించింది కేంద్ర ప్రభుత్వమేననీ, దాన్ని సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాదిరాష్ట్రాలను ప్రశంసించాల్సింది పోయి, నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ఓట్లు, సీట్లలో కోతలు ఎలా పెడతారని ప్రశ్నించారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో మళయాళీ దినపత్రిక మాతృభూమి ఆధ్వర్యంలో ఆదివారం 'ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్' సదస్సు నిర్వహించారు. దీనిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. సభికులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ నినాదం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. సమగ్ర కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ అంశాలను ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బీజేపీ ప్రతి దాన్నీ తమ నియంత్రణలోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారనీ, ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు అని చెప్పారు. రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసం దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలని అభిలషించారు. ప్రజలే కేంద్రాన్ని ప్రశ్నించేలా పోరాట స్ఫూర్తిని రగిలించాల్సిన అవసరం ఏర్పడుతున్నదని తెలిపారు. దీనికోసం అవసరమైతే తాను చొరవ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. బీజేపీ విషయంలో విపక్ష పార్టీలకు ఒకే అభిప్రాయం ఉన్నా, కలిసి సాగలేకపోతున్నారనీ, దీనికి పరిష్కారం ఏమిటని సభికులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ స్పందించారు. దానికోసమే ఇం డియా కూటమి ఏర్పాటు చేశామనీ, అయితే అందరూ అన్నీ కోరుకోవడం వల్లే సమస్య ఏర్పడుతున్నదని విశ్లేషించారు. దీనికి ఢిల్లీ, హర్యానా ఎన్నికలను ఉదహరించారు. హర్యానాలో కేజ్రీవాల్ కాంగ్రెస్‌ను దెబ్బతీశారనీ, ఢిల్లీలో అది ఆయనకు ప్రతికూలమై, బీజేపీ లాభపడిందని విశ్లేషించారు. నియోజకవర్గాల పునర్విభజనలో రాష్ట్రాల్లో ఇప్పుడున్న సీట్లకు అదనంగా 50 శాతం సీట్లు పెంచాలని తాను ప్రధాని మోడీని కోరానని చెప్పారు. అలాకాకుండా జనాభా ప్రాతిపదికన సీట్లు నిర్ణయిస్తే, ఇప్పుడున్న సీట్లను కూడా దక్షిణాది రాష్ట్రాలు కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో పెరిగే సీట్లతోనే కేంద్రంలో అధికారంలోకి రావచ్చనీ, అప్పుడు దక్షిణాది అవసరం వారికి ఉండదనీ,

మిగతా 5లో..

# బిసిల్లో ముస్లింలను ఎట్లా కలుపుతారు?



- ఎంఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం
- మూడూ మేమే గెలుస్తాం
- అన్ని కేసులు పెట్టి ఒక్కర్నీ అరెస్ట్ చేయలేదు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మొల్తాడు కట్టినోడు.. కట్టనోడు ఒకటవుతారా? బిసిలలో 10శాతం ముస్లింలను ఎలా కలుపుతారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లాలోని పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. ఈనెల 27న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు లోపాయికారి ఒప్పం దం కుదుర్చుకున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తు తం మూడు ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్నాయని, తమ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అధికార కాంగ్రెస్‌కు ఎంఎల్‌సి అభ్యర్థులే కరువు కాగా, బిఆర్ఎస్ గురించి పట్టించుకునేవారే లేరని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కేసు, ఫోన్ టాపింగ్, డ్రగ్స్, ఫామ్‌హౌస్, ఈ ఫార్ములా రేస్ కేసులలో బిఆర్ఎస్ నేతలు ఎవరినీ అరెస్ట్ చేయలేదని, దీనికి ప్రధాన కారణం ఆ రెండు పార్టీల మధ్య కుదిరిన అంతర్గత ఒప్పందమేనని అన్నారు. బిసి కులగణన తప్పులతడక అంటూ విమర్శించారు. ముస్లింలను బిసిలలో ఎలా కలుపుతారని ప్రశ్నించారు. ఓట్ల కోసమే ఒవైసీ కుటుంబం, రేవంత్ రెడ్డి గ్యాంగ్ కలిసి చేసిన కుట్ర అని విమర్శించారు. ముస్లింలను బిసిలుగా చేరిస్తే బిసి మంత్రులు ఎలా ఒప్పుకున్నారని పశ్నించారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రెస్ ఎందుకు ఓటేయాలో చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి నాలుగు వేలు ఇస్తానని చెప్పిన హామీ, లక్షల ఉద్యోగుల హామీ ఏమైందో స్పష్టం చేయాలన్నారు ఫీజు రియింబర్స్మెంట్ కింద ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలకు ఇప్పటికే సుమారు రూ.7000 కోట్లు ఇవ్వాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు పిఆర్‌సి ప్రకటిస్తామని ప్రగల్బాలు పలికి, ఇంతవరకు దాని ఊసు ఎత్తడం లేదన్నారు. విద్యాశాఖలో రెగ్యులర్ ఎంఈఓ డిఈఓ లేకపోవడమే కాకుండా అసలు విద్యాశాఖ మంత్రి లేకపోవడం హాస్యాస్పదమన్నారు. విద్యా వ్యవస్థ ప్రస్తుతం అర్బన్ నక్సల్స్ చేతిలో ఉందని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు. మనోహర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎస్‌సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, కాసం వెంకటేశ్వర్లు, ఎంఎల్‌సి అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, కంకణాల నివేదిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కులగణన

# తప్పుల తడక..

- బీసీల జనాభాను కావాలనే తగ్గించారు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలి
- నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుల తడకని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆ పార్టీ బీసీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన శాస్త్రీయంగా జరగలేదని ఆరోపించారు. ఎన్నికల ముందిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ హామీని తుంగలో తొక్కేందుకే బీసీల జనాభాను తక్కువగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై తమ పార్టీ శాసనసభ, శాసనమండలిలో నిరసన తెలిపిందని

మిగతా 5లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 10-02-2025
2

## బీజేపీ గెలుపు సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

బీజేపీ గెలుపుతో మాక్లూర్ లో మండల బీజేపీ నాయకులు సంబరాలు జరుపు కొన్నారు.డిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపొందడంతో మాక్లూర్ కేంద్రం శుభాష్ నగర్ కూడలిలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షురాలు మాదారి మమత రాజేశ్వర్ మాట్లాడుతూ, డిల్లీ పీఠం గత 12 సంవత్సరాల ఆమ్ ఆద్మీ పాలనకు ఢిల్లీ ప్రజలు చామర గీతం పాడారని అన్నారు.70 అసెంబ్లీ స్థానాలకు 48 స్థానాలు గెలిసి మ్యాజిక్ ఫిగర్ దాటి ఢిల్లీ పాలనకు బీజేపీ సిద్ధమయ్యిందని అన్నారు.కార్యక్రమంలో అధ్యక్షులతోపాటు జిల్లా నాయకులు గంగోని సంతోష్. అనిల్ కుమార్ కులకర్ణి,ముప్పెడ గంగారెడ్డి, మండల బీజేపీ మాజీ అధ్యక్షులు రామావత్ సురేష్,నాయక్ చింత ప్రవీణ్ రెడ్డి, , తిరుమల నరేష్ గౌడ్, బ్యాగరి నర్సయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఆదమరిస్తే అంతే.. తస్మాత్ జాగ్రత్త

### నిర్లక్ష్యంగా ఆర్అండ్ బి శాఖ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





అలీసాగర్ లిఫ్ట్ పంపు హౌస్ వద్ద ఇరుకుగా ఉన్న కల్వర్ట్ సైడ్ వాల్ వద్ద రోడ్డుగుంతలుగా మారడంతో ప్రమాదకరంగా మారింది. రోడ్డు పై కెనాల్ వద్ద పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి.ఇది బోధన్ నిజామాబాద్ ప్రధాన రహదారిపై అలీసాగర్ ఎత్తిపోతల పథకం పంపు హౌస్ వద్ద ఈ ప్రమాధ గంటిక మనకు కనబడుతుంది. ప్రతీ రోజు వందలాదిగా వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారిపై ఇలా లిఫ్ట్ వద్ద ఇరుకు రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఉండడం ఇరిగేషన్,రోడ్లు భవనాల శాఖల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. వాహనదారులు ఆదమరిస్తే ఆ గుంతలో పడి ప్రమాదం చోటుచేసు కొంటున్నాయి.. అంతే కాకుండా లిఫ్ట్ వద్దే రోడ్డుపై ఇసుక చేరడంతో ద్విచక్రవాహన దారులు ప్రమాదాల భారిన పడుతున్నారు.ఇటీవల పదులలోపు ద్విచక్ర వాహనదారులు,ఆటోరిక్షాలు ఆ గుంతల్లో పడి ఆసుపత్రుల పాలయ్యారు.మరికొందరు స్వల్ప గాయాలతో బయటపడుతున్నారు.అధికారులు ఇకనైనా ప్రమాదాలు జరిగినంక చర్యలు తీసుకోనే బదులు జరగకముందే చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 1996 - 97 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులు మోస్రా జడ్.పి.హెచ్.ఎస్ 28వ వార్షికోత్సవం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నిఖిల్ సాయి హోటల్ లో ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆనాడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ.28 సంవత్సరాల తర్వాత అందరూ ఒక తాటిపైకి వచ్చి ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మేము చదువు చెప్పిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగడమే చాలా ఆనందంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, గంగారెడ్డి, గణేష్, లక్ష్మణ్, మొగులయ్య, శంకర్ గౌడ్, వెంకటరెడ్డి, రవీందర్, స్వప్న, సుధాకర్ రెడ్డి, కవిత, సంగీత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్చరీ బృందానికి కోచ్ గా పీర్యా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర ఆర్చరీ బృందానికి నిజామాబాద్ జిల్లాకు చెందిన జె. పీర్యా కోచ్ గా నియమితులయ్యారు. నిజామాబాద్ జిల్లా లోని రూరల్ నియోజకవర్గం మోపాల్ మండలం ముదక్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్గా పనిచేస్తున్న పీర్యా తెలంగాణ రాష్ట్ర జూనియర్ ఆర్చరీ బృందానికి కోచ్ గా వ్యవహరించమన్నారు. ఈనెల 8 నుంచి 17 వరకు వెస్ట్ బెంగాల్ లోని బోల్ పూర్ లో జరిగే 44వ జూనియర్ నేషనల్ ఆర్చరీ రెజ్లింగ్ పోటీలలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర ఆర్చరీ బృందానికి ఆయన శిక్షకులుగా వ్యవహరించనున్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

### 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసిన మందకృష్ణ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్, అందుకోసం గత మూడు దశాబ్దాలుగా అల్పెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్మల సురేష్ అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్వాడిలోగల స్థానిక ఓల్డ్ అంబేద్కర్ భవన్ లో మాదిగ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్మల సురేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేపట్టిన మాదిగల ఆత్మగౌరవం మందకృష్ణ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. అంతే కాకుండా రానున్న వర్గీకరణ అమలు జీవోలో మాదిగలకు 11% వాటా కేటాయించాలని,మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిజామాబాద్ జిల్లా మాదిగ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పక్షాన కోరారు.ఈ వర్గీకరణను ఎంతో శ్రమించి పోరాడిన మందకృష్ణ మాదిగకు నిజామాబాద్ జిల్లా మాదిగ ఉద్యోగుల పక్షాన ఉద్యమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగులు మిఠాయిలు పంచుకోవడం జరిగింది, భవిష్యత్తులో మాదిగ ఉద్యోగులు మందకృష్ణ మాదిగ ఏ పోరాటం చేపట్టిన ఆయన వెనుకాలే వెన్నుముకగా ఉంటామని.ఈ సమావేశంలో తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్, మాదిగ ఉద్యోగుల నాయకులు తెడ్డు గంగారం, మహేష్ కుమార్, సిహెచ్ గంగాధర్, ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షుడు సరికెల పోశెట్టి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు, రమేష్, జిల్లా నాయకులు వినోద్ కుమార్, దుర్గయ్య, సాయిలు, రాములు, రాజనరేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాల వాడల నుంచి కాంగ్రెస్‌ను తరమండి

### ఆంసా రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్

### కేంద్ర మంత్రి, సిఎం దిష్టి బొమ్మలు దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఎస్సీ వర్గీకరణ మంత్రి మండలి ఆమోదం తెలపడంనీ, అసెంబ్లీలో శమిమ్ అక్తర్ కమిటీ నివేదికను ప్రవేశ పెట్టడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ జిల్లాలోని మాల సంఘాల జే ఏ సి ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ ( ఆంసా) రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ మాట్లాడుతూ గతంలో ఆరు శాతం మాలలకు రిజర్వేషన్ ఉంటే ఇప్పుడు దానిని 5 శాతానికి తగ్గించడం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అలాగే మోడీ కనుసన్నల్లో పని చేస్తున్న కాంగ్రెస్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప వర్గీకరణను చేస్తున్నారని అన్నారు. మాలల భవిష్యత్తును అందక్కరంలోకి నెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ రాబోయే ఎమ్మెల్సీ ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పని చేసి కాంగ్రెస్ ఓటమి కోసం మాలలు పని చేయాలని కోరారు. మాల జాతి ద్వారా రాజకీయ చేస్తున్న ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో నోరు విప్పక పోవడ్డాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మాల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు వర్గీకరణకు వ్యతిరేకంగా తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎల్లము మాట్లాడుతూ మాలలు వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామా చేసి బయటకు వచ్చి నిరసన తెలపాలని కోరారు. అనంతరం తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల (టీమ్) నాయకులు అలుక కిషన్, దేవదాస్ మాట్లాడారు. అంతకు ముందే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. అరగంట పాటు రాస్తారోకో చేసారు. అలుక కిషన్, దేవదాస్, ఉదయ్, నాగరాజు, స్వామిదాస్, ఎల్లం, రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రయోగ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డిఐఈఓ రవి కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో రెండవ స్పెల్ ప్రయోగ పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తనిఖీ చేశారు.ప్రయోగ పరీక్షలు జరుగుతున్న నవిపేట మోడల్ జూనియర్ కళాశాల, నవోదయ జూనియర్ కళాశాల, మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెంజల్ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్దిన్ అస్లామ్, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 15 కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో కెమెరాలు పనిచేస్తున్న విషయాన్ని స్వయంగా ఇంటర్ విద్య అధికారి పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో కెమెరాలకు జియో ట్యాగింగ్ పరిశీలించారు. కెమరాలు ఆగిపోకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బాగా చదివే విద్యార్థులకు అన్యాయం జరగవద్దనే ఉద్దేశంతో కెమెరాల ద్వారా హైదరాబాద్ నుంచి కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు.

## కొండగట్టు అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలి

### రూ. 1000 కోట్ల ప్రణాళికను ప్రభుత్వం అమలు చేయాలి

### రాజకీయాలకు అతీతంగా కొండగట్టు

### ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

### కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలుపెట్టిన కొండగట్టు అభివృద్ధిని కొనసాగించాలని, పెండింగ్ పనులను పూర్తి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండగట్టు అభివృద్ధికి రూ.1000 కోట్లతో కేసీఆర్ ప్రణాళిక వేశారని, దాన్ని యధాతథంగా లేదా మరింత మెరుగైన ప్రణాళికను అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.ఆదివారం ఎమ్మెల్సీ కవిత కొండగట్టు ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లా డుతూ.ప్రజలు పెద్ద ఎత్తున వచ్చే క్షేత్రంపై రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం దృష్టిపెట్టాలని, ప్రభుత్వాన్ని కోరారు.కొండగట్టు రోడ్డు అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించు కోకపోవడం బాధాకరమని అన్నారు. కొండగట్టు ఆంజనేయ స్వామి వారి దేవాలయ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని గుర్తు చేశారు.రూ.25 కోట్లు ఖర్చు చేసి కొండపై నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని,ఎస్సారెస్పీ నీటితో కొండపై రెండు ట్యాంకుల్లో నింపడానికి కనెక్షన్ ఇప్పించామని గుర్తు చేశారు.దేవుడి భూములను కాపాడడానికి ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు.

## విజయానంద్‌కు ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన జీలకర్ర విజయానంద్ ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డును అనుకున్నారు. నగర శివారులోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన లయన్స్ క్లబ్స్ ఎంపవర్ రీజియన్ 7 మీట్ లో జరిగిన అవార్డ్స్ ఫంక్షన్ లో లయన్ విజయానంద్ కు ఉత్తమ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ అవార్డు అందుకున్నరు. ఈ అవార్డును ఎంపోవర్ రీజియన్ 7 చైర్మన్ లయన్ అనిల్ పటేల్, ప్రత్యేక అతిథి లయన్ ప్రకాష్ రావు చేతుల మీదుగా అందచేశారు. ఈ అవార్డు రావడానికి మంచి కార్యక్రమాలు చేసి తనకు సహకరించిన వారి జోన్ లోని లయన్స్ క్లబ్బు ఇందూర్, కామారెడ్డి, కామారెడ్డి వివేకానంద, సదాశివనగర్ అధ్యక్షులు, సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

TIMES OF VARTHA (10-02-2025)_times of varha main (13-2).qxd 2/10/2025 5:41 AM Page 3



# ఉగ్గంపల్లిలో రెండు రోజులుగా కొనసాగుతున్న కబడ్డీ పోటీలు..!

**సేవాలాల్ 258 జయంతి ఉత్సవాల సందర్భంగా**

**బంజారా విద్యార్థిని విద్యార్థులతో**

**జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు.**

**రెండు రోజులకు జరిగిన ఉత్కంఠ పోరులో**

**బాలుర విభాగంలో నరసింహుల పేట హై స్కూల్**

**విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు.**

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి






చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి, మంచ తండాలో సేవాలాల్ 258 జయంతి సందర్భంగా రెండు రోజులుగా బంజారా విద్యార్థినీ విద్యార్థులతో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులుగా జరిగిన క్రీడల పోటీలో గెలిచిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడానికి మాజీ మంత్రి డిఎస్ రెడ్యా నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాలుర భాగంలో నరసింహుల పేట హైస్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకోగా, చిన్న గూడూరు మండలం జయ్యారం విద్యార్థులు రెండవ బహుమతిని గెలుచుకున్నారు. మహిళల విభాగంలో మొదటి బహుమతి జయ్యారం విద్యార్థులు గెలుచుకోగా, రెండవ బహుమతి మరి పెడ సీతారాంపురం హైస్కూల్ విద్యార్థులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి, రెడ్యా నాయక్ మాట్లాడుతూ... విద్యార్థులు గెలుపోటములు సహజమని, విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు రెడ్యా నాయక్ సూచించారు. 258 సేవాలాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయం. ఉగ్గంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో, ప్రభుత్వ ఉద్యోగంలో పనిచేస్తున్న ఉద్యోగులు ముందుకు వచ్చి సేవాలాల్ జయంతి పేరా ఉత్సవాలు నిర్వహించడం చాలా అభినందనీయమని, రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, సొంత గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సంబంధాల శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డిఎస్ జగన్, గురుకుల సొసైటీ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ డి.ఎస్ వెంకన్న, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న, పిడి శంకర్, ఫారెస్ట్ ఆఫీసర్ ఆంగోత్ ముని, బీడీఎస్ కిరణ్ , బోడా బాలాజీ, మలోత్ రాములు,వీరన్న,రూప్ల,భాస్కర్, ఉమాపతి, అని ఆంగోత్ రమేష్, కృష్ణ, తిరుపతి,రమేష్, శుక్య, రామచంద్ర, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# దాడి కేసులో ముగ్గురి నిందితుల అరెస్ట్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన దాడి కేసులో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని, రిమాండ్ చేసి కోర్టు ముందు హాజరు పరచడం జరిగిందని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్,బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ కే మహేందర్లు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,బెల్లంపల్లి పట్టణంలోని ఎస్ఆర్ఆర్ బార్ లో తాండూరు కు చెందిన బండారి వంశీ పై బీరు సీసాలతో కొట్టి,మూకు మ్మడిగా దాడి చేసిన సంఘటనలో నమోదైన కేసులో నిందితులైన బెల్లంపల్లి గాంధీనగర్ చెందిన అల్లి సాగర్,బట్వాన్ పల్లికి చెందిన రత్నం సోమయ్య,మంచిర్యాల ఇస్లాంపూర్కు మామిడి అన్న మయ్యలను అరెస్టు చేసి,రిమాండ్ నిమిత్తం కోర్టు ముందు హాజరు పరచడం జరిగిందన్నారు.

# ఫిబ్రవరి 12,13న నాగపూర్‌లో బిఎంఎస్ మహాసభలు

**బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య**

**ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) 19వ త్రైవార్షిక మహాసభలు ఫిబ్రవరి 12, 13న మహారాష్ట్ర నాగపూర్ లోని రేషింబాగ్ లో నిర్వహించడం జరుగుతుందని కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి లు తెలిపారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ,ఈ మహాసభలను కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి జి కిషన్ రెడ్డి ప్రారంభించగా, ముఖ్య అతిథిగా బిఎంఎస్ ఆల్ ఇండియా ఉప ప్రధాన కార్యదర్శి సురేంద్ర కుమార్ పాండే, గౌరవ అతిథిగా బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి, బొగ్గు పరిశ్రమల బిఎంఎస్ ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి లు హాజరవుతున్నారన్నారు. కోలిండియా, సింగరేణి కాలరీస్, నైవేలి లిగ్నైట్ కంపెనీలకు చెందిన 8 అనుబంధ సంస్థలు, సీఎంపిఎఫ్ చెందిన 8 అనుబంధ సంస్థల్లో పని చేస్తున్న మహిళలు, సుమారు 700 మంది ప్రతినిధులు మహాసభలకు హాజరు కానున్నారని తెలిపారు. భద్రత, వేగంగా క్షీణిస్తున్న శాశ్వత మానవ శక్తి, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ లేబర్, కాలుష్యం, పర్యావరణ పరిరక్షణ, మెడికేర్, సిఎంపిఎఫ్ పెన్షన్ మొదలైన సమస్యలపై మహాసభలో చర్చించి, భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 12న నాగపూర్ లో బిఎంఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి,ఫిబ్రవరి 13న ఆఫీస్ బేరర్ల ఎన్నిక నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కాకా స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేత నస్పూర్ జట్టు

**హెూరాహెూరిగా సాగిన ఫైనల్ మ్యాచ్**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం హెూరాహెూరీగా సాగింది. ఈ మ్యాచ్లో చిర్రకుంట 11 జట్టు, నస్పూర్ కు చెందిన రుద్ర 11 జట్లు తలపడగా, నస్పూర్ జట్టు విజేత నిలువగా, చిర్రకుంట జట్టు రన్నర్ గా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో పాల్గొనడంతో శారీరకంగా, మానసికంగా చురుగ్గా ఉంటారని తెలిపారు. కాకా వెంకటస్వామి పేరుమీద గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కాకా చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గ్రామ మాజీ సర్పంచ్ పెద్దపల్లి చంద్రకళ, నాయకులు బచ్చల రాములు, ఎండి తాజుద్దీన్, యాదగిరి మల్లేష్, రేషవేణి లింగయ్య, బచ్చలి రాములు, రామగిరి కుమారస్వామి, అసంపల్లి శివకుమార్, బచ్చలి పోసు లు పాల్గొన్నారు.

# పట్టణంలో ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పెద్దపల్లి సత్యనారాయణ ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దపల్లి సత్యనారాయణ ఆదివారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలువురిని కలిసి, పట్టణానికి చెందిన తనను ఎమ్మెల్సీ గా గెలిపించాలని కోరారు. విద్యావంతునిగా, సామాజిక ఉద్యమాలు నడిపిన తాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీ, వికలాంగుల హక్కుల కోసం నిరంతరం పాటుపడుతున్న తనకు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సింది కోరారు.

# కొనసాగుతున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జన్కంపేట్ గ్రామ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మో త్సవాలలో బాగంగా ఆదివారం ద్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు. ద్వజారోహణంతో పాటు శాలప్రతిష్ట, వాస్తుహెూమం, యజంవంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామిని పల్లకిలో ఊరేగించారు. ద్వజా రోహణం కార్యక్రమం అనంతరం ఆలయంలో మహిళలకు ఆలయ వేద పండితులు లడ్డూలు పంపిణీ చేశారు.సంతానం లేని మహిళలకు ఈలడ్డూలు పంపిణీ చేవారు.ఈ లడ్డూలు తిన్న మహిళలకు సంతానం కలుగు తుందని భక్తుల ప్రగాడ నమ్మకం అందుకే ఆనవాయితీగా ద్వజా రోహనం రోజున మహిళలకు లడ్డూలు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వేణు,రఘు, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.






# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టి, నియంత్రించే అవకాశం ఉందని జిల్లాలోని కన్నేపల్లి ఎస్ఐ గంగారాం తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని టేకులపల్లి, జనకపుర్, జజ్జరవెల్లి గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామగుండం సిపి ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపిఎస్ ఆదేశాలతో బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, తాండూరు సిఐ కుమారస్వామి సూచనల మేరకు మండలంలో పలు ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చునని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రాముని చెరువు కట్ట సుందరీకరణ పనులు వెంటనే చేపట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



గత సంవత్సరం నుండి అర్ధాంతరంగా ఆగిపోయిన జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట అభివృద్ధి, సుందరీకరణ పనులు వెంటనే చేపట్టి, పూర్తిచేసే విధంగా పనులు దక్కించుకున్న గుత్తేదారకు ఆదేశాలు ఇవ్వాలని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, సింగరేణి విశ్రాంతి కార్మిక సంఘం, సీనియర్ సిటిజన్స్ సంఘం నాయకుడు గజెల్లి వెంకటయ్య ఆదివారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టియుఎఫ్ఐడిసి 3.5 కోట్ల రూపాయల నిధులతో ఏప్రిల్ 25, 2022న ప్రారంభించిన రాముని చెరువు సుందరీకరణ, అభివృద్ధి పనులు గత మూడు సంవత్సరాలు గడుస్తున్నా పనులు ఎందుకు పూర్తి కావడం లేవని ప్రశ్నించారు. అభివృద్ధి పనులు పూర్తి కావడానికి బాధ్యులు ఎవరో పట్టణ ప్రజానీకానికి, వాకర్స్ సభ్యులకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రాముని చెరువు సుందరీకరణ, అభివృద్ధి పనులు చేయడంలో గత మూడు సంవత్సరాల నుండి నిర్లక్ష్యం వహిస్తూ పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా వెంటనే తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో వాకర్స్ అసోసియేషన్, సింగరేణి విశ్రాంతి కార్మిక సంఘం, సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున శాంతియుతంగా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# పద్మశాలి కుల సంఘ నూతన కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పుట్టపాక గ్రామంలో పుట్టపాక పద్మశాలి కుల భాంధవుల సర్వ సభ్య సమావేశంలో పద్మశాలి కుల సంఘ నూతన కమిటీ ఎన్నిక అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆదేశానుసారంతో, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు శ్రీ చిక్క వెంకటేశ్వర్లు అధ్యక్షతన తేది. 9/2/2025 ఆదివారం రోజున మధ్యాహ్నం 12:30 లకు పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్ వద్ద పద్మశాలి కుల భాంధవుల సమక్షంలో పుట్టపాక పద్మశాలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈయొక్క సమావేశంలో చేనేత సమస్యలు మరియు వాటి పరిష్కారాలు తీర్మానం చేశారు. ఈ యొక్క సర్వసభ్య సమావేశంలో అందరి ఏకాభిప్రాయ ఆమోదంతో నూతన పుట్టపాక పద్మశాలి కుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అధ్యక్షులు తిరందాసు దశరథ, అధ్యక్షులు గజం హనుమంతు, ఉపాధ్యక్షులు గజం వెంకటేశ్వర్లు, పానుగంటి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి : గూడెల్లి బాలరాజు, సహాయ కార్యదర్శులు చెరుపెల్లి అఖిల, రావిరాల మల్లేష్, కోశాధికారి: ఐటిపాముల శంకర్, కార్యవర్గ సభ్యులు గజం నరసింహ, వంగర శ్రీనివాసరావు, కోడి శివరాములు, చిలుకూరి రమేష్ సామల యాదయ్య, వాసం మహేష్, కొలను శంకర్, గంజి శంకరయ్య, తడక వెంకటేశ్వర్లు, గజం రమేష్, శ్రీమతి గుండు చంద్రకళ గౌరవ సలహాదారులు సామల భాస్కర్, వర్కాల చంద్రశేఖర్, రచ్చ బుచ్చయ్య, గజం శ్రవణ్ కుమార్, పానుగంటి నరసింహారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పద్మశాలి కుల సంఘ కమిటీని జిల్లా అధ్యక్షులు శ్రీ చిక్క వెంకటేశం ప్రమాణ స్వీకారం చేయించి నారు. ఈ యొక్క కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్, ఉపాధ్యక్షులు బింగి వైకుంఠం, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండు హరిప్రసాద్, మంత్రి బాలరాజు, రాష్ట్ర పద్మశాలి మహిళా సంఘం ఉపాధ్యక్షులు సామల విజయలక్ష్మి, యాదాద్రి భువనగిరి మహిళా పద్మశాలి సంఘం అధ్యక్షులు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# నూతన రక్షిత ప్రహరీ గోడను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కెపిహెచ్ బి 5'వ పేస్ లోని ఇండిస్ వన్ సిటీ గేటెడ్ కమ్యూనిటీలో నూతన రక్షిత ప్రహరీ గోడను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, గత కొంతకాలంగా ప్రహరీ గోడ నిర్మాణంలో కొన్ని సమస్యలు తలెత్తగా, వాటిని వడ్డేపల్లి రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా ఇరు వర్గాలను పిలిచి సయోధ్య కుదిరిచి సమస్యను పరిష్కరించి ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరించగా ఇండిస్ వన్ సిటీ కమిటీ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలియజేసి రాజేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్ బి డివిజన్ బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి ఇండీస్ వన్ సిటీ చైర్మన్ రాచ వెంకీ, కార్యదర్శి ఏచూరి రవి, కోశాధికారి నవనీత్ మెహతా, డైరెక్టర్స్ రాణి ,శ్రీవిద్య, మీనా రెడ్డి ,వెంకట్ నాయుడు, నరసింహారావు ,పట్టాభి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు...

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
10-02-2025
4

# అక్రమ ఇసుక దందాకు రాచబాట...

## మంజీరా నదిలో రోడ్ల నిర్మాణాలు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

గత 15 ఏళ్లుగా బాన్సువాడ మొదలుకొని బోధన్ వరకు మంజీరా నదిలో ఇసుక దొంగలు పడుతున్నారు. వీరికి సంబంధిత శాఖ అధికారుల తోడుతోపాటు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల సహకారం ఉండటంతో పెద్ద ఎత్తున మంజీరా నదిలో అక్రమ ఇసుక దందా పగలు,రాత్రి అనే తేడా లేకుండా ఇసుక దొంగలు ఇసుకను తరలిస్తూ కోట్లు దండు కుంటున్నారు.మరొకవైపు మంజీరా ప్రాంతంలో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయంటూ అన్నదాతలు కంఠతడి పెడుతున్నారు.ఒకవైపు మంజీరా నది గర్భశోకం పెడుతుంటే, మరకవైపు భూగర్భ జలాలు తగ్గి బోర్లు పనిచేయడం లేదంటూ అన్నదాతలు గగ్గోలు పెడుతున్నారు. అయినా ఇసుక దొంగలకు వారితో పనిలేదు వారికి కావాల్సింది కాసులు, కాసుల కోసం మంజీరా నదిని కొల్లగొడుతున్నారు. అర్ధరాత్రి అయితే చాలు మంజీరా నదిలో ఇసుక మాఫియా చెలరేగిపోతుంది. ఇటీవల బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహత్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అక్రమ ఇసుక దందా అరికట్టడానికి ప్రత్యేక తనకి బృందాలను ఏర్పాటు చేశారు. వీరి కళ్ళు కప్పి రాత్రి వేళలో అక్రమ ఇసుక దందా కొనసాగుతూనే ఉంది.మంజీరా నిధులు ప్రత్యేకంగా రోడ్లు వేసుకొని దర్జాగా ఇసుక దందా కొనసాగిస్తున్నారు. బాన్సువాడ, కిష్టాపూర్, దామరంచ, చించోలి, బీర్కూర్, భరింగిడిగి, కల్లూర్, మద్నూర్, డోంగ్లి, బిచ్కుంద, అస్కుల్,చెట్లూర్, సిర్పూర్ పొతంగల్, కొడిచెర్ల, సుంకిని, వున్న, సాలూర మంజీరా ప్రాంతంలో అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున వరకు పెద్ద ఎత్తున అక్రమ ఇసుక దందా కొనసాగుతుంది. కామారెడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతమైన డోంగ్లి మండల కేంద్రంలోని కుర్ల మంజీరా నదిలో దర్జాగా ఇసుక తరలింపు మొరం రోడ్డు వేసుకొని ఇసుక అక్రమ దందా కు సిద్ధమవుతున్నారు.



# పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు శుభకార్యాలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ శ్రీ కాసుల బాలరాజు ,మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .వర్ని మండలం బడాపహాడ్ వద్ద రుద్రూర్ మండలం లింగాల సాయిలు మనుమరాలు కేశాఖండనం కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.బీర్కూర్ మండల పరిధిలోని బరంగ్ఎగ్డి గ్రామం మాజీ సర్పంచ్ లక్ష్మణ్ (శ్రీకర్ యాదవ్ - మనీష ల కుమార్తె) మనుమరాలు ఈశాన్వి కేశాఖండనం కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈశుభకార్యాలలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం వెంట ఉన్నారు.

# ప్రధాన కాలువలో ఒకరికి గల్లంతు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నిజాంసాగర్ జలాశయం ప్రధాన కాల్వలో పడి వ్యక్తి గల్లంతైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా సానికులు ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం ఎల్లారెడ్డి మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన కర్రె విఠల్ మిషన్ భగీరథలో విధులు నిర్వహిస్తున్నారు. మొహమ్మద్ నగర్ సమీపంలో ప్రధాన కాలువలో చేప కనపడడంతో పట్టుకోడానికి వెళ్లి ప్రమాదశాత్తు కాలువలో అయ్యాడు పోలీసులు ఘనంగా స్థలాన్ని కొంచెం నీటి విడుదలను నిలిపివేసి అనంతరం గాలింపు చర్యలు చేపడుతున్నారు.

# జాతీయ స్థాయి వాలీబాల్ శిక్షణకు సోనియా



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే 6 వారాల క్రీడ శిక్షణలో భాగంగా గాంధారి మండల పెట్ సంగం గ్రామ పంచాయతీ పరిధిలోని ధన్ సింగ్ తండాకు చెందిన జరప్లా సోనియా ఈ నెల 10 నుండి 25 వరకు బెంగుళూర్‌లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ క్రీడా ప్రాధికార సంస్థలో నిర్వహించే శిక్షణకూ ఎంపిక అయింది. వ్యాయామ ఉపాధ్యా యుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారిణి సోనియా ఇటీవలే వ్యాయామ విద్య పూర్తి చేసింది. జాతీయ స్థాయి కోచ్ కావడమే లక్ష్యం అని ఆమె పేర్కొన్నారు

# సన్నవడ్లకు బోనస్ బోగస్సే

(మొదటి పేజీ తరువాయి)..

ఇచ్చి కొనుగోలు చేయాని డిమాండ్ చేశారు. క్రాప్ బుకింగ్‌లో పేర్లు తప్పిపోయిన రైతులకు సైతం అనుమతి ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు చేసిన తప్పులకు రైతులను బలి చేయవద్దని సూచించారు. పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించి కొనుగోలు చేయాలన్నారు. ఆయిల్ పామ్ పంటలను ప్రోత్సహించి రైతులు పండించిన పంటలను తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో అసంతృప్తిగా ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన గుణపాఠం చెప్పడానికి ఎదురు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. పంటలకు మద్దతు ధర అందించాలని ముఖ్యమంత్రికి తాను రాసిన లేఖను విలేఖరుల ఎదుట ప్రదర్శించారు.

# శ్రీ కనక దుర్గా దేవి ఆలయానికి హిందూ టెంపుల్ బెల్ విరాళంగా అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీలో గల శ్రీ కనక దుర్గాదేవి ఆలయానికి శ్రీ భవాని చికెన్ సెంటర్ యజమాని వన్ కరే కిషన్ వారి ఆర్థిక సౌజన్యంతో (హిందూ టెంపుల్ బెల్స్) అనగా ప్రతి గంట గంటకు సమయము, భగవద్గీత శ్లోకము, తాత్పర్యము, దేవుని పాటలు అందులోవస్తుంటాయి. దాని విలువ 8 వేలరూపాయలు ఉంటుంది. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు గంట గంటకు ఆధ్యాత్మిక ప్రవచనాలు వస్తూ ఉంటాయి. అందించిన దాతకు శ్రీ కనక దుర్గాదేవి ఆలయ కమిటీ పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలియజేస్తున్నాం. వారికి, వారి కుటుంబ సభ్యులందరికీ విశ్వపాలని జగన్మాత యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనక దుర్గాదేవి ఆలయ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అంబిలి పూర్ రాజు గురుస్వామి, ప్రతినిధులు పుట్టి సాయిలు, కట్టాల రాజా గౌడ్, తోపాటు తదితరులు, పాల్గొన్నారు.

# కౌలాస్ కోటను సందర్శించిన ఎస్‌పి సింధుశర్మ...

## అద్భుత మైన కట్టడాలు.. ఎల్లమ్మ మందిరంలో పూజలు చేసిన ఎస్‌పి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఎప్పుడు శాంతి భద్రతలపై ఉంటూ ఉదయం నుంచి రాత్రి వరకు విధుల్లో బిజీబిజీగా గడుపుతున్న కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదివారం తన విధులను కొంతసేపు పక్కనపెట్టి కామారెడ్డి జిల్లా జూకల్ మండలం కౌలాస్ కోటలు సందర్శించి ఎంతో ముగ్ధులయ్యారు.కౌలాస్ కోట అందాలు, కట్టడాలు అద్భుతంగా ఉన్నాయని కామారెడ్డి జిల్లా ఎస్ పి. సింధు శర్మ అన్నారు. ఆమె ఆదివారం కౌలాస్ కోటను సందర్శించారు. కోటలో మూడు గంటల పాటు తిరిగి పురాతన నిర్మాణాలు. మందిరాలను, కట్టడాలను పరిశీంచారు. కౌలాస్ కోట చారిత్రక వివరాలు, కౌలాస్ గ్రామ చరిత్రను అక్కడి సినియర్ జర్నలిస్టు బోడ సాయిలు ఎస్. పి కి వివరించారు.కోటలో మూడు గంటల పాటు కలియ తిరిగి తొమ్మిది గజాల ఫిరంగి, హనుమాన్, మందిరం, రామాలయం, సరస్వతి మాత, వెంకటేశ్వరా మందిరం,పట్టే మంచం, తామర కొలను, మల్లికా బురుజు, ఆయుధ గారాలు, ధన్యగారాలు, కంధకాలు, తదితర వాటిని పరిశీలించారు.కోట వెలుపల ఉన్న అష్ట భుజ మాత మందిరాన్ని సందర్శించి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమం లో ట్రైనీ ఐ పి ఎస్. లు, బాన్సువాడ, ఎల్లారెడ్డి డి ఎస్ పి లు, బిచ్కుంద సీఐ తో పాటు కౌలాస్ గ్రామ నాయకులు అనిత సింగ్, పాకాల వెంకటి, చిన్న హన్మగౌడ్, పాల్గొన్నారు.

# సోమలింగేశ్వర ఆలయాన్ని సందర్శించిన శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రానికి అతి సమీపంలో ఉన్న సోమలింగేశ్వర ఆలయాన్ని ఆదివారం రాత్రి శివుని జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భాన్ని పురస్కరించుకొని మల్లారం లింగేశ్వర ఆశ్రమం పీఠాధిపతులు, తపస్వి, బాలయోగి, శ్రీ పిట్ల కృష్ణా మహారాజ్ స్వామీజీ సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. నసుల్లాబాద్ మండల కేంద్రానికి చెందిన దారం కీర్తి- వినయ్ దంపతుల ఆర్థిక సౌజన్యంతో పంచామృత అభిషేకం చేపట్టారు. అనంతరం స్వామీజీకి పాదపూజ చేపట్టి, పూలమాల, శాలువతో సన్మానించి ఆశీర్వాదం పొందారు. అనంతరం భక్తులను ఉద్దేశించి స్వామీజీ ఆధ్యాత్మిక ప్రసంగం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దు రికి పబ్బతి రాజు గురుస్వామి, తోపాటు శివ భక్తులు అంబిలి పూర్ రాజు గురుస్వామి, పుట్టి సాయిలు, బంగారు మైసయ్య, సంతోష్, దేశాయ్ పేట్ దు డికికర్ రాజు, సంపత్ గౌడ్, లోకేష్, రాకేష్, ప్రణీత్ గౌడ్, తో పాటు మాతాస్వాములు, శివమాల, ధరించిన స్వాములు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆలయ ధర్మకర్త పోచారం శంబురెడ్డిని ఆశీర్వదించిన స్వామీజీ..

సోమలింగేశ్వర ఆలయం ధర్మకర్త పోచారం శంబురెడ్డిని మల్లారం లింగేశ్వర ఆశ్రమ పీఠాధిపతులు, తపస్వి, బాలయోగి, శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ స్వామీజీ బొట్టుపెట్టి ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు. ఆయన వెంట గండిపేట్ శ్రీనివాస్ తోపాటు తదితరులు, ఉన్నారు.

# పలువురి ఆశీర్వచనాలు.



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన కొత్తపెల్లి నాగేశ్వరావు భాగ్యమ్మ కుమార్తె కవిత -జగదీష్ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, జిల్లా నాయకులు స్వామినేని అప్పారావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా టిడిపి నాయకులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, కంచుమర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి అందరిది గ్రూపు తరఫున వృద్ధురాలికి సహాయం



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామంలో ఒక నిరుపేద వృద్ధురాలకి ఆకలి అందరిదీ గ్రూప్ తరపున సహాయం చేయడం జరిగింది. ఈ గ్రూపు తరపున గత ఐదు సంవత్సరాల నుంచి ప్రతి నెల నిరుపేద కుటుంబాలకు మరియు దిక్కుమొక్కు లేని అభాగ్యులకు ఈ గ్రూపు తరపున గ్రూపులో ఉన్న సభ్యులు అందరం కలిసి సహాయం చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ఈనెల నాగలవంచ గ్రామానికి చెందిన ఒక వృద్ధురాలికి సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని గ్రూప్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకలి అందరిది గ్రూపు సభ్యులు వంకాయలపాటి లచ్చయ్య,మునుకుంట్ల సుబ్బారావు, మదన్, కొండా గోపి, పని రాజు, గోపి, బాటమ్ రాజు, బుజ్జిబాబు తదితరు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు.



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

చింతకాని మండల హెడ్ క్వార్టర్ నందు ప్రముఖ వ్యాపారవేత్త వేముల ఆకాష్ పద్మ దంపతుల కుమార్తె స్పందన- ఉపేందర్ రిసెప్షన్ కి హాజరై శుభాకాంక్షలు తెలిపి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్, చింతకాని చెన్నకేశవ దేవాలయ గుడి చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు, చెన్నకేశవ దేవాలయ కమిటీ నెంబర్ దేశబోయిన వెంకటేశ్వర్లు, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మజీద్, పెరిక నందు, టిడిపి సీనియర్ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, బండి తిరపయ్య, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మరికంటి బసవయ్య,ఎండపల్లి గోపి, తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

# తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్న ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, వివాహ వార్షి కోత్సవం సందర్భంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి చెందిన పలు సేవల్లో పాల్గొన్నారు. ముందుగా కుటుంబ సమేతంగా స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు.అనంతరం స్వామివారి కళ్యాణం నిర్వహించారు .ఈ సందర్భంగా రమేష్ కి పార్టీ కార్యకర్తల నుంచి అభిమానుల నుంచి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియ జేశారు...

# ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన కార్యవర్గ సభ్యుల ను అభినందించిన జీవీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి (121) డివిజన్, ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన కార్యవర్గ సభ్యులు కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లోని జీవీఆర్ కార్యాలయం గొట్టిముక్కల వేంకటేశ్వర రావు జీవీఆర్ ని కలవడం జరిగింది. వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో గెలుపొందిన ప్రెసిడెంట్ తిరుపతి రావు జనరల్ సెక్రెటరీ, విజయకుమార్ జాయింట్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్, క్యాషియర్ రాము, ప్రగతి నగర్ కాలనీ నాయకులు కనుకా రెడ్డి, ముత్తయ్య, కేశవులు, ప్రభాకర్, చందు , వీరేశం, తదితరులు పాల్గొన్నారు...

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# కుంటుపడుతున్న సింగరేణిలో పరిపాలన

- సిఎండి కి, డైరెక్టర్లకు పొడగింపు ఉత్తర్వులు లేక పరిపాలన అస్తవ్యస్తత్వం
- వాటాదారులైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టని సింగరేణి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-






బొగ్గు రంగంలో వంద సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన సింగరేణి, తెలంగాణ రాష్ట్రంలో వెలుగులు విరజిమ్ముతూ, దక్షిణాదిన విద్యుత్ అవసరాలకు సరిపడా బొగ్గును అందిస్తూ విరాజిల్లిన సింగరేణి సంస్థ నేడు బకాయిలు రాక, ఒకవైపు సంస్థలో ఉన్న పరిపాలన వ్యవస్థను నడిపించాల్సిన ఉన్నతాధికారులకు పొడిగింపులు ఉత్తర్వులు రాక, అస్తవ్యస్తంగా తయారైందని పలువురు ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టంతో కొత్త బొగ్గు గనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న సింగరేణి సంస్థ సైతం ప్రైవేట్ వారితో పోటీపడి బొగ్గు గనులను వేలంలో కొనుక్కోవాల్సిన పరిస్థితులు తీసుకువచ్చిన నాయకుల విధానాలతో సింగరేణికి భవిష్యత్తు లేకుండా పోతుందని పలువురు కార్మిక సంఘాల నాయకులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. మరోవైపు ప్రపంచ దేశాల ఒప్పందంతో అన్ని దేశాల్లో థర్మల్ విద్యుత్ తగ్గించాలనే ఒప్పందంతో భవిష్యత్తులో థర్మల్ విద్యుత్ ప్లాంట్లు మూత పడే అవకాశం ఉండగా సింగరేణిలో మాత్రం అదేమీ పట్టించుకోకుండా జైపూర్ పవర్ ప్లాంట్ కు అనుబంధంగా మరొక థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి సలహాలు చేస్తున్నారు. ఇప్పటికే జైపూర్ విద్యుత్ ప్లాంట్ విద్యుత్ కు, సింగరేణి రవాణా చేసిన బొగ్గు కు రావలసిన బకాయిలు రాకపోగా, ఇప్పుడు అనుబంధంగా ఏర్పాటు చేసే విద్యుత్తు ప్లాంట్ తో ఏర్పాటయ్యే విద్యుత్ కు అయిన డబ్బులు చెల్లిస్తారని అనుమానం కార్మిక వర్గంలో లేకపోలేదు. బకాయిలు పేరుకు పోతుండటంతో సింగరేణి ఆర్థికంగా నిలదొక్కునే పరిస్థితి భవిష్యత్తులో ఉండదని అందుకే సింగరేణి సైతం వేలంలో పాల్గొనడానికి వెనకడుగు వేస్తుందని కార్మిక సంఘాలు బహిరంగంగా పేర్కొంటున్నాయి. ఖాళీగా డైరెక్టర్ పోస్టులు మరోవైపు సింగరేణిలో సంస్థ చైర్మన్, ఐదుగురు డైరెక్టర్లు తోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నామినేట్ చేసిన మరో నలుగురుకీ పైగా డైరెక్టర్ల సైతం ఉంటారు. సింగరేణిలో 51 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటా ఉండడం వల్ల సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం చేసిన డైరెక్టర్ల సంఖ్య ఎక్కువ ఉండటం వల్ల వీరిదే పైచేయిగా ఉంటుంది. కానీ నేడు సంస్థలో డైరెక్టర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి లకు పొడిగింపు ఉత్తర్వులు రాక పోవడంతో డైరెక్టర్ పా, ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్, ఆపరేషన్స్, లేకపోవడంతో డైరెక్టర్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. దీనితో సింగరేణిలో పరిపాలన వ్యవస్థ పూర్తిగా కుంటుపడినట్లుగా కనిపిస్తున్నది. తెలంగాణకే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న సింగరేణి బొగ్గు సంస్థను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లాభాల నుండి డివిడెంట్లు తీసుకుంటూ, కల్పతరువుగా భావిస్తున్నాయే తప్ప దాని పరిపాలన వ్యవస్థ, భవిష్యత్తుపై ఎలాంటి దృష్టి పెట్టడం లేనట్లుగా ఉందని సింగరేణి వ్యాప్తంగా బహిరంగంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం చైర్మన్ కి పొడిగింపు ఉత్తర్వులు ఇచ్చిన, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కోడ్ ను వలన చైర్మన్‌కి, డైరెక్టర్ల పొడగింపు పట్ల మీనమేషాలు లెక్కిస్తుండడంతో సింగరేణి పరిపాలనపై నీలిమేఘాలు కమ్ముకున్నట్లుగా అనిపిస్తుంది. 49శాతం వాటా దారునిగా ఉన్న కేంద్ర ప్రభుత్వం సైతం సింగరేణిలో నెలకొన్న అనిశ్చితి పరిస్థితి పై దృష్టి సారించడం సారించక పోవడంతో, సింగరేణి ప్రైవేటీకరణ కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లోపాయికారీ ఒప్పందంలోని భాగమేనా అని వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు ప్రజా వేదికలపై ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వాల వైఖరి సైతం వారి ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయని అనడంలో సందేహం లేదు.

## పేరుకు పోతున్న కార్మికుల సమస్యలు

ఇదిలా ఉండగా సింగరేణిలో ఎన్నికలు కావాలని టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం కాల పరిమితి ముగిసిందంటూనే వారితో పాటు ప్రాథమిక సంఘంగా కొనసాగిన ఏఐటియుసి కోర్టుకు వెళ్లి మరి సింగరేణిలో ఎన్నికలు నిర్వహించేలా చేసి, గుర్తింపు సంఘాలు గెలుపొందింది. నాలుగు సంవత్సరాలు కావాలని పట్టుబట్టగా ప్రతిపక్షాల ఆందోళనతో అనుకున్న ప్రకారం రెండు సంవత్సరాలకి గుర్తింపు పత్రం ఇవ్వడం జరిగిం ది. ఆ తర్వాత గత నాలుగు ఐదు సంవత్స రాలుగా ఆగిపోయిన స్ట్రక్చర్ సమావేశాలకు డైరెక్టర్ పా వద్ద నిర్వహించి, పలు సమస్యలపై ఒప్పందానికి వచ్చారు కానీ ఆ సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ఎన్నికల కోడ్ లేనప్పుడు స్ట్రక్చర్ సమావేశాలకు పట్టుబట్టి, కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి ఇప్పుడు ఎన్నికల కోడ్ వచ్చిందని స్ట్రక్చరల్ సమావేశాలు నిర్వహిం చడం లేదని, చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా ఉందని ప్రతిపక్ష కార్మిక సంఘాలు గుర్తింపు సంఘం వైఖరిని తప్పుపడుతున్నాయి. యాజమాన్యం ఇటీవల నిర్వహించిన పలు వేదికలపై రాజకీయ జోక్యం వద్దంటున్న గుర్తింపు సంఘం నాయకులు అదే రాజకీయ నాయకులకు చెరో పక్కన ఉండటం విశేషం. యాజమాన్యం ఏదైనా ఉత్తర్వులు ఇస్తే తామే మాట్లాడామని చెప్పుకుంటున్న నాయకులు కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై మాత్రం చర్చించడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారో తెలియడం లేదు.

## సింగరేణి పరిరక్షణకు ఐక్య పోరాటాలే శరణ్యం

ఇప్పటికైనా అన్ని కార్మిక సంఘాలు సింగరేణికి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని కొత్త గనుల కోసం వేలంపాటలో లేకుండా కేటాయించేలా ఒత్తిడి తీసుకురావాలని, దీర్ఘకాలిక సమస్యలపై పరిష్కరించాల్సిందిగా అన్ని కార్మిక సంఘాలను ఏఐటీయూసీ పై ముందుండి కలుపుకొని పోయి, కార్మిక సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది. లేదంటే ఒంటరిగా పోతే అటు సింగరేణికే కాక కార్మికులకు సైతం నష్టం చేసిన వారు అయ్యా అవకాశం సైతం లేకపోలేదు.

# శివ మహా పడిపూజకు స్వాగతం..



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి గ్రామంలోని భోగేశ్వరాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శివ మహా పడిపూజ కార్యక్రమానికి మండల కేంద్రంలోని భక్తులతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాల్లో శివమాల వేసుకున్న భక్తులందరూ పెద్ద ఎత్తున తల్లి రావాలని శివసేవ సమితి గాంధారి తరపున విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు గణపతి పూజ అమ్మవారి పూజ మహాదేవుని అభిషేకం తదితర కార్యక్రమాలతో ముగుస్తుందని శివసేవ సమితి సభ్యులు తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మండల కేంద్రంలోని భక్తులతో పాటు వివిధ గ్రామాల్లోని భక్తులు సైతం భారీ ఎత్తున రావాలని సమితి సభ్యులు కోరడం జరిగింది. కార్యక్రమంలో శివ సేవా సమితి సభ్యులు వెంకన్న గురు శివ, కృష్ణ గౌడ్ గురు శివ, సంజు శివ, జాన్ శివ, రవి శివ, చంటి శివ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి

## పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు

హైదరాబాద్ : చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై ఇంటిపై దాడికి పాల్పడ్డారు. వీర రాఘవ రెడ్డి అనే వ్యక్తి 20 మందితో కలిసి వచ్చి దాడి చేశారు. ఇంట్లోకి చొరబడి తన అనుచరులతో కలిసి విచక్షణ హంగామా చేశాడు వీర రాఘవరెడ్డి. దీంతో ఈ ఘటనపై అర్చకులు రంగరాజన్ మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో నిందితుడు వీర రాఘవరెడ్డిని ఎస్వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా మూడు రోజుల క్రితం తెల్లవారు జామున వీర రాఘవరెడ్డి అనుచరులు అర్చకులు ఇంట్లోకి చొరబడ్డారు. అంతేకాకుండా.. రంగరాజన్‌పై దూషిస్తూ హల్చల్ చేశారు. కాగా ఆలయం సమీపంలోని రంగరాజన్ నివాసానికి శుక్రవారం కొంతమంది వ్యక్తులు వచ్చారు. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అందుకు రంగరాజన్ నిరాకరించారు.

# మేం అంగీకరించం

(మొదటి పేజీ తరువాయి)..




ఇది పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషించారు. ఒకే దేశం-ఒకే ఎన్నికను కాంగ్రెస్‌పార్టీ అంగీకరించబోదని స్పష్టంచేశారు. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చాలని ప్రధాని మోడీ ఆకాంక్షిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రాల హక్కుల్ని కేంద్రం లాగేసుకుంటున్నదనీ, సెంట్రల్ యూనివర్సిటీలు ఉన్నా, రాష్ట్ర యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను కూడా కేంద్రమే నియమిస్తామని ప్రతిపాదిస్తున్నదని చెప్పారు. నదుల అనుసంధానంలోనూ ఇదే విధానాన్ని కేంద్రం కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగంలో కేంద్ర జాబితా, రాష్ట్రాల జాబితా, ఉమ్మడి జాబితాలను నిర్ణయించారనీ, కానీ ప్రధాని మోడీ మాత్రం అంతా కేంద్రం చేతిలోనే ఉండాలనుకుంటున్నారని ఆక్షేపించారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, మేధావులు దీనిపై ఆలోచన చేయాలని కోరారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక వంటి విషయాలపై ప్రజా ఉద్యమాలు అవసరమని అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ సరైన గౌరవం ఇవ్వలేదని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, అదంతా బీజేపీ, నరేంద్ర మోడీ, వాట్సాప్ యూనివర్సిటీ సృష్టి అని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పీవీ నర్సింహారావుకు గ్రామ సర్పంచ్ మొదలు రాష్ట్ర మంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, ప్రధానమంత్రి, ఏఐసీసీ అధ్యక్షునిగా అనేక అవకాశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. ఏఐసీసీ అధ్యక్షులుగా, కేంద్ర హోం మంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభారుపటేల్‌కు కూడా ఆర్‌ఎస్‌ఎస్ ముద్ర వేసి, తాము ఆయన వారసులం అని బీజేపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారని చెప్పారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై స్పందిస్తూ, ఆ ఎన్నికలు పూర్తిగా ఒక జాతీయ పార్టీ, ఒక ప్రాంతీయ పార్టీ మధ్యే కేంద్రీకృతమైనాయన్నారు. ఇటీవలి కాలంలో ప్రజలు ప్రతిపక్షం, అధికారపక్షం వైపే మొగ్గుచూపుతున్నారనీ, మూడో పార్టీకి అవకాశం ఇవ్వట్లేదని విశ్లేషించారు. తెలంగాణ సహా అన్ని రాష్ట్రాల్లోనూ రెండు పార్టీల మధ్యే పోరు నడుస్తున్నదని చెప్పారు. గతంలో చట్టసభల్లో ఎక్కువ పార్టీలకు ప్రజలు అవకాశం ఇచ్చేవారనీ, తమ ఓటు వృథా కాకూడదని ప్రజలు భావిస్తున్నారని అభిప్రాయపడ్డారు. దానివల్లే ఎన్నికల పోరు రెండు పార్టీలకే పరిమితమవుతున్నదని తెలిపారు. నాయకత్వ లక్షణాలపై స్పందిస్తూ పార్టీ క్యాడర్‌ను స్థానిక నాయకత్వం జాతీయ నాయకత్వాన్ని స్ఫూర్తిగా చూపి, ప్రేరేపించడం వల్ల ఫలితాలు మెరుగ్గా ఉంటాయని వివరించారు. బీజేపీ సర్పంచ్ ఎన్నికలు మొదలు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల వరకు ప్రధాని మోడీని గెలిపించమని కోరే వ్యూహాన్నే అనుసరిస్తున్నదని చెప్పారు. ఈ విషయంలో కాంగ్రెస్‌పార్టీ కొంత వెనుకబడి ఉన్నదని అంగీకరించారు. కార్యక్రమానికి మాతృభూమి సంపాదకులు మనోజ్ కె దాస్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

# కాంగ్రెస్ కులగణన తప్పుల తడక..

(మొదటి పేజీ తరువాయి)..



గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో బలహీన వర్గాలు ఆందోళనలతో ఉన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇండ్ల కేటాయింపులు, ఆరు గ్యారంటీలు తదితర ప్రభుత్వ పథకాల్లో తమ వాటా తగ్గుతుందేమోనని వారు భయపడుతున్నారు. బీసీ డిక్లరేషన్ పేరిట కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున వాగ్దానాలు చేసింది. 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. బీసీలకు రూ. లక్ష కోట్ల బడ్జెట్ పెడతామనీ, సబ్ ప్లాన్ తీసుకొస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో కాంగ్రెస్ పార్టీ చెప్పించింది. ఏడాది గడిచినా బీసీ డిక్లరేషన్ కోసం నయా పైసా కేటాయించలేదు. కొత్తగా బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, ఒక్కో కార్పొరేషన్ రూ.50 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చేసిన వాగ్దానం అమలుకు నోచుకోలేదు. 22 లక్షల మందిని బీసీ జాబితా నుంచి తొలగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాటను సైతం కాంగ్రెస్ నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఉల్టా చోర్ కోత్వాల్‌కు డాంటే అన్నట్టు బీఆర్‌ఎస్‌ను విమర్శించడం ఆ పార్టీకే చెల్లిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. శాసనసభ ఎన్నికల్లో 34 సీట్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ కేవలం 19 సీట్లు మాత్రమే ఇచ్చిందనీ, అసెంబ్లీ, పార్లమెంటుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి పైగా బీఆర్ఎస్ బీసీలకు సీట్లిచ్చిందని గుర్తు చేశారు. బీసీలకు కాంగ్రెస్ చేసిన అన్యాయంపై నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ నేతలు మదుసూదనాచారి, తలసాని శ్రీనివాసయదవ్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపు సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

బీజేపీ గెలుపుతో మాక్లూర్ లో మండల బీజేపీ నాయకులు సంబరాలు జరుపు కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపొందడంతో మాక్లూర్ కేంద్రం శుభాష్ నగర్ కూడలిలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షురాలు మాదారి మమత రాజేశ్వర్ మాట్లాడుతూ, డిల్లీ పీఠం గత 12 సంవత్సరాల ఆమ్ ఆద్మీ పాలనకు ఢిల్లీ ప్రజలు చామర గీతం పాడారని అన్నారు. 70 అసెంబ్లీ స్థానాలకు 48 స్థానాలు గెలిసి మ్యాజిక్ ఫిగర్ దాటి ఢిల్లీ పాలనకు బీజేపీ సిద్ధమయ్యిందని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులతోపాటు జిల్లా నాయకులు గంగోని సంతోష్. అనిల్ కుమార్ కులకర్ణి, ముప్పెడ గంగారెడ్డి, మండల బీజేపీ మాజీ అధ్యక్షులు రామావత్ సురేష్, నాయక్ చింత ప్రవీణ్ రెడ్డి, , తిరుమల నరేష్ గౌడ్, బ్యాగరి నర్సయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు .



# ఘనంగా విద్యార్థుల వేడుకోలు సభ...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్






బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి లో గల మాతృశ్రీ పాఠశాల 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్ దిగంబర్ రావు ముందుగ ద్వీప ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆశయాలను నెరవేర్చుకునే దిశగా పయనించాలని, తమకు ఆశక్తిగల రంగాలను ఎంచుకుని ముందుకు సాగాలని జీవితంలో డబ్బు సంపాదనే ముఖ్యం కాదని విలువలతో కూడిన జీవితాన్ని జీవించడం ముఖ్యమని అన్నారు. ఉన్నత చదువులు మానవత్వాన్ని పెంపొందించేలా ఉండాలి వివరించారు. విద్యార్థులందరు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు వారి పిల్లలను మా చేతిలో పెడితే ఈ రోజు ఆ పిల్లలను తీర్చిదిద్ది మంచి నడవడిక, క్రమశిక్షణ, విద్యావంతులుగా తీర్చిదిద్ది తల్లుదండ్రులకు అప్పగిస్తున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విద్యా వికాస్ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, మాతృశ్రీ విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్ జయశ్రీ ,మేనేజ్ మెంట్ సుభాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎఫ్ భూములకు రిజిస్ట్రేషన్ చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద కేటాయించిన భూములకు రిజిస్ట్రేషన్ చేసి న్యాయం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య కోరారు. ఆయన శనివారం బోధన్ పట్టణంలోని తాలూకా రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా గతంలో అర్హులైన వారికి భూ పంపిణీ పథకం లో అందించిన ఎన్ఎస్ఎఫ్ భూములకు రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు. 1994 సంవత్సరం నుండి మూడు విడుదలుగా ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీ కూలీలుగా పనిచేసిన పలువురితోపాటు అర్హులైన నిరుపేదలకు 6000 ఎకరాల భూమి పంపిణీ చేశారని అన్నారు. నాటి ప్రభుత్వాలు ఇట్టి భూములకు వివిధ కార్పొరేషన్ల ద్వారా బోర్ పంపిణీ పథకం కింద ఎకరాకు 5000 చొప్పున చెల్లించి వారికి రిజిస్ట్రేషన్లు చేయించి ఇవ్వాలని ఆదేశించారు కొందరు నిరు పేదలు అనివార్య కారణాల వలన సాగు చేసుకుంటున్న భూములకు రిజిస్ట్రేషన్లు చేయించుకోలేక పోయారని తెలిపారు. కొందరి ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఈ భూములను ఇతరులకు అమ్ముకున్నారని ఏడాదికాలంగా రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో నిరుపేద కుటుంబీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .గతంలో పంపిణీ చేసిన భూములను సాగు చేసుకుంటున్నా లబ్ధిదారులను గుర్తించి వారికి రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉండగా రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి నిరుపేదలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు మిర్జాపూర్ సాయన్న. బాలరాజ్ సాయిలు.. అబ్బాయ్య. సంబాని ప్రసాద్. రాము. తదితరులు ఉన్నారు.